నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
మంగళవారం | 12 మార్చి 2024 పేజీలు 8



నేటి నుంచి

## రంజాన్ మాసం షురూ..!

**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :** ఇస్లాం మతంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన రంజాన్ మాసం రానే వచ్చింది.. చంద్రవంక దర్శనంతో

**ఉపవాస దీక్షలు ప్రారంభం**
**ప్రార్థనల కోసం ముస్తాబైన మసీదులు**

సోమవారం సాయంత్రం నుంచి రంజాన్ మాసం ప్రారంభమైంది. రంజాన్ చాంద్ ముబారక్ అంటూ ముస్లింలు ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రాత్రి మసీదుల్లో ముస్లింలు తరాబీ నమాజ్ చేసి మంగళవారం ఉదయం తెల్లవారుజామున తొలి ఉపవాస దీక్షలు (సహెరీ) చేపట్టారు. ఎమ్మిగనూరు పట్టణంలో ఆయా మసీదుల్లో విద్యుత్ దీపాలతో అలంకరించారు. రంజాన్ మాసం మొదటి నుంచి షవ్వాల్ నెలలో చంద్రవంక దర్శనం వరకు 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. ముస్లింలు ఈ మాసంలో దానధర్మాలకు కూడా మిగతా 2లో

ఆశావాహుల్లో ఉత్కంఠ



## నేడు టిడిపి రెండవ జాబితా..!

**కర్నూలు, సూర్య ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల రెండవ జాబితా మంగళవారం పార్టీ అధికారికంగా విడుదల చేయనున్నట్లు ఆ పార్టీ నాయకుల ద్వారా తెలుస్తోంది. జనసేన, బిజెపితో కుదిరిన ఒప్పందం ప్రకారం కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రెండు పార్టీలకు సీట్లు కేటాయించే అవకాశం లేకపోవడంతో ఉమ్మడి జిల్లాలో మొత్తం 14 శాసన సభ, రెండు లోక్‌సభ స్థానాలకు టిడిపి అభ్యర్థులే బరిలో ఉండనున్నారు. దీంతో ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొని ఉంది. బిజెపి, జనసేనల మధ్య ఇతర జిల్లాల్లో పోటీ చేసే స్థానాల విషయంలో తుది నిర్ణయం తీసుకోకపోవడంతో రెండవ జాబితా విడుదల ఆలస్యమైనట్లు పార్టీ నేతలు వెల్లడిస్తున్నారు. బిజెపి, జనసేనతో సీట్ల సర్దుబాటు అంశంపై చర్చలు పూర్తి అయిన తరువాత టిడిపి అన్ని స్థానాలకు ఒకే సారి జాబితా విడుదల చేసి ఎన్నికల నగారా మోగించనుందని వారు వెల్లడిస్తున్నారు. టిడిపి విడుదల చేసిన మొదటి జాబితాలో ఉమ్మడి జిల్లాలో ఆళ్లగడ్డ, నంద్యాల, కర్నూలు, కోడుమూరు, పాణ్యం, బనగానపల్లె, డోన్, పత్తికొండ, శ్రీశైలం శాసన సభ స్థానాలకు అభ్య ర్థులను ప్రకటించారు. రెండవ జాబితాలో మిగిలిన అన్ని స్థానాలతో పాటు నంద్యాల, కర్నూలు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తారని ఆశిస్తున్నారు. కాగా నంద్యాల శాసన సభా స్థానానికి మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను అభ్యర్థిగా ప్రకటించడంతో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి కినుక వహించారు. దాంతో ఆయనతో పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్వయంగా చర్చించి ఒప్పించారు. ఈ చర్చల్లో భాగంగా భవిష్యత్తులో భూమా బ్రహ్మానంద రెడ్డికి తగిన మిగతా 2లో

- 8 లక్షల మంది భక్తులు వచ్చినట్లు అంచనా
- జిల్లా యంత్రాంగం సహకారం, పాలక మండలి సలహాలు, దేవస్థానం సిబ్బంది సమర్ధతతో వైభవంగా బ్రహ్మోత్సవాలు
- అందరి సమన్వయంతో బ్రహ్మోత్సవాల విజయవంతానికి నిరంతరం శ్రమించిన ఈవో డి. పెద్దిరాజు
- 11 రోజులపాటు కనుల పండువగా మల్లన్న బ్రహ్మోత్సవాలు నిర్వహణ
- శాస్త్రోక్తంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ముగింపు పూజలు




శ్రీశైలంలో

## బ్రహ్మోత్సవాలు విజయవంతం

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసాయి.జిల్లా యంత్రాంగం సహకారం.. దేవస్థానం పాలకమండలి సూచనలు, సలహాలు.. ఆయా విభాగాల అధికారుల సమర్ధత.. సిబ్బంది కృషి.. ప్రధానంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి డి.పెద్దిరాజు నిరంతర శ్రమ, పర్యవేక్షణతో లక్షలాదిమంది భక్తులు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను కనులారా దర్శించుకుని తరించారు. ఈనెల 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు 11 రోజులపాటు కనుల పండువగా మిగతా 6లో



మహానంది రుద్రగుండం పుష్కరిణిలో వసంతోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మహాపూర్ణాహుతితో

## ముగిసిన బ్రహ్మోత్సవాలు

**వైభవంగా వసంతోత్సవం - ధ్వజ అవరోహణతో దేవతలకు వీడ్కోలు**

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో గత ఆరో రోజులుగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మహాపూర్ణాహుతితో ముగిసాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు విశేష ద్రవ్య అభిషేకార్చనపూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక యాగశాలలో హోమాలు నిర్వహించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మహాపూర్ణాహుతి కార్యక్రమాన్ని వేదపండితుల వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం మిగతా 2లో

ఎన్నికల నియమావళిపై

## స్పష్టమైన అవగాహన ఉండాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన
- పాత్రికేయులకు, రాజకీయ నాయకులకు ఓరియంటేషన్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఎన్నికల ప్రవర్తన నియామావళిపై మీడియాకు, రాజకీయ పార్టీ ప్రతినిధులు స్పష్టమైన అవగాహన కలిగి మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న కోట్ల

ప్రజల బలముంది...

## ఓటర్లే మాకు దేవుళ్లు

- రాజకీయ నాయకులది వీపుకొట్టే రకమైతే...
- మంత్రి బుగ్గనది ప్రజల కడుపుకొట్టే రకం
- టిడిపి నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించం
- వైసీపీ పాలనలో రాష్ట్రం మొత్తం అవినీతితో కూరుకుపోయింది
- రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం
- డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ఏనాడు కూడా ప్రజల సంక్షేమం కోసమే మేము రాజకీయాలు చేశామని, ఆనాటి నుండి నేటి వరకు ప్రజలు, ఓటర్లే మాకు దేవుళ్లని, డబ్బుకు మిగతా 2లో

సూర్య



# నేటి నుంచి రంజాన్ మాసం షురూ..!

(మొదటిపేజీ తరువాయి)

పెద్దపీట వేస్తారు. ఉపవాస దీక్షతోపాటు ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ను పఠిస్తారు. నమాజ్, జకాత్, ఫిత్ర వంటి వాటిని చేపడుతారు. సూర్యోదయం కంటే ముందు ఆహారాన్ని స్వీకరించి సూర్యాస్తమయం తర్వాత రోజాను ఉపసంహరిస్తారు. ఈ క్రమంలో లాలాజలం కూడా మింగకుండా జాగ్రత్త వహిస్తారు. నెల రోజులు ఉపవాస దీక్షలు సందర్భంగా ప్రతిరోజు రాత్రి 8 గంటల తర్వాత తరబీ నమాజ్ చేస్తారు. ఖురాన్ ను కంఠస్థం చేసిన హాఫీజ్ లు ఈ ప్రత్యేక నమాజ్ చేయిస్తారు.ఈ మాసంలో ఆర్థిక ఆదాయంలో కొంత భాగం పేదలకు వంచిపెడితే 70రేట్లు అధికంగా పుణ్యం లభిస్తుందని పవిత్ర గ్రంథం ఖురాన్ లో పేర్కొన్నారు. నెల రోజులు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు, నిత్యం అల్లాహ్ నామస్మరణలో గడుపుతారు. రంజాన్ అరంబాన్ని పురస్కరించుకొని ఎమ్మిగనూరు నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మసీదులను సైరన్ల తీరును పరిశీలించుకున్నారు. రంగులు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. రంజాన్ అనగానే అందరికీ గుర్తొచ్చేది హైదరాబాదీ హాలీంను ఎమ్మిగనూరు వాసులకు అందుబాటులో పెట్టేందుకు చాలామంది హొటళ్ల నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే డ్రై ఫ్రూట్స్ లకు ప్రత్యేక గిరాకీ ఉంటుంది. రంజాన్ మాసం సందర్భంగా ఆయా మసీదుల వద్ద అధికారులు తాగునీటి, విద్యుత్ అంతరాయం రాకుండా చర్యలు చేపట్టారు.

## మహాపూర్ణాహుతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)



మహానంది రుద్రగుండం పుష్కరిణిలో వసంతోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కళశ ఉద్వాసన చేసి కళశ జలాలను శ్రీ స్వామి అమ్మవార్లకు అభిషేకించారు. అనంతరం రుద్రగుండం పుష్కరిణిలో స్వామి అమ్మవార్లకు వసంతోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. పుష్కరిణిలోని పంచ లింగాల మండపంలో కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు కళ్యాణ పెద్దలైన శ్రీ పార్వతీ సమేత బ్రహ్మనందీశ్వర స్వామి వార్లను కొలువుదీర్చి వివిధ రకాల చూర్ణాలతో వసంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లయంలోని అలంకార మండపంలో నాకాబలి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ పార్వతీ సమేత బ్రహ్మనందీశ్వర స్వామి వార్లను నంద్యాలకు సాగనంపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, ప్రత్యేక వేద పండితుల వేద మంత్రాలతో ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి దంపతులచే క్రతువుల కార్యక్రమాలను నిర్వహించారు.



నాకాబలి నిర్వహిస్తున్న దృశ్యం



స్వామి, అమ్మవార్లను ఊరేగింపుగా తీసుకొస్తున్న దృశ్యం

# నేడు టిడిపి రెండవ జాబితా..!

(మొదటిపేజీ తరువాయి)

న్యాయం చేస్తుందన్న హామీ కారణంగా ఫరూక్‌తో కలిసి పని చేయనున్నారు. మరో వైపు డోన్ టికెట్ ఆశించి భంగపడిన సుబ్బారెడ్డితో చర్చించి ఆయనను ఒప్పించాల్సి ఉందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఆయనతో చర్చలు సఫలీకృతమైతే డోన్ నియోజకవర్గంలో విజయం ఖాయమేనని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాగా రెండవ జాబితాలో ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం స్థానాల్లో ఒకరికి మించి అభ్యర్థులు టికెట్ ఆశిస్తున్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో మాత్రం పార్టీ నేత మాండ్ర శివానందరెడ్డి సూచించిన వారికి అభ్యర్థిగా ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా ఆదోని నుంచి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, గుడిసె కృష్ణమ్మలు టికెట్ ఆశిస్తున్నారు. ఎమ్మిగనూరు నుంచి మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, మాచాని సోమనాథ్, ఆలూరులో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, వీరభద్రగౌడు, మంత్రాలయం నుంచి తిక్కారెడ్డి, రాఘవేంద్రలు టికెట్ ఆశిస్తున్నారు. వీరందరూ తమకే టికెట్ ఖాయమన్న ధీమాతో ఉన్నారు. ఇక కర్నూలు లోక్‌సభ స్థానం నుంచి డాక్టర్ పార్థసారధి, నాగరాజు, భాను శంకర్‌ల పేర్లు ప్రచారంలో ఉండగా డాక్టర్ పార్థసారధికే దక్కవచ్చని భావిస్తున్నారు. ఇక నంద్యాల లోక్‌సభ స్థానం నుంచి డాక్టర్ శబరి, మాండ్ర శివానందరెడ్డిలు టికెట్ ఆశిస్తుండగా డాక్టర్ శబరి పేరు ఖరారైనట్లు ఆమె వర్గీయులు ఇప్పటికే సంబరాలు చేసుకున్నారు. సామాజిక సర్దుబాట్లు, ఇంటికి ఒక టికెట్ అన్న నిర్ణయం వంటి వాటితో పాటు కొన్ని సెంటిమెంటు అంశాలు అభ్యర్థుల ఎంపికలో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా రెండవ జాబితాతో ఉమ్మడి జిల్లాలో అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తారని దాంతో ఎన్నికల ప్రచారం జోరందుకుంటుందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

### ప్రజల బలముంది...

# ఓటర్లే మాకు దేవుళ్ళు

(మొదటిపేజీ తరువాయి)

ఆశపడే కుటుంబం మాదికాదని, ప్రజలకు అండగా నిలిచామే తప్పా వారిని ఏనాడు ఇబ్బందులకు గురిచేయలేదని డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ప్యాపిలి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. డోన్ ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం మొట్టమొదటి సారిగా ప్యాపిలి పట్టణానికి విచ్చేస్తున్న సందర్భంగా కోట్లకు జాతీయ రహదారి పెద్ద ధాబా నుండి పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీతో కోట్లకు మండల టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. నూతన కార్యాలయాన్ని ప్రారంభోత్సవం అనంతరం పట్టణంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ ఏనాడు కూడా మా కుటుంబం డబ్బుకు ఆశపడలేదని, మా తండ్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కాలం నుండి నేటి వరకు మేము నిత్యం ప్రజల సంక్షేమం ఒకరు పాటుపడ్డామన్నారు. సాదారణంగా రాజకీయ నాయకులు ప్రజల వీపులు కొడితే మన రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాత్రం అందుకు భిన్నంగా ప్రజల కడుపులు కొట్టారన్నారు. కమీషన్లకు కక్కుర్తిపడే నేడు అభివృద్ధి మాటున కోట్ల రూపాయల ప్రజాధనం ఆయన ఖజానాలోకి చేరిందన్నారు. నేడు రాష్ట్రంలో నీతికి నిజాయితీకి మద్య యుద్ధం జరుగుతుందని, నేడు రాష్ట్రం వేల కోట్ల అప్పుల్లో వైకాపా చేతనాకి పాలన వల్ల కూరుకుపోయిందన్నారు. అదేవిధంగా అధికారంలో ఉన్నాం కదా అని టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, ఒకసారి పోలీసులను పక్కనపెట్టి రాజకీయంగా ఎదుర్కొనేందుకు వైకాపా నాయకులు సిద్ధమా అని సవాలు విసిరారు. అంతేగాని మా నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించేదిలేదని అందుకు తగ్గ ప్రతిఫలం అనుభవించాల్సి వస్తుందన్నారు. మాకు ప్రజల బలం ఉందని, రాబోయే ఎన్నికలలో ప్రజలు మాకు అండగా నిలుస్తారని, డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి, నారా చంద్రబాబునాయుడికి బహుమతిగా ఇచ్చి, బుగ్గనను ఇంటికి సాగనంపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వై.నాగేశ్వరరావుయాదవ్, వలసల రామకృష్ణ, యువ నేత కోట్ల రాఘవేంద్రరెడ్డి, మండల సీనియర్ టిడిపి నాయకులు, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, ఆర్ఈ.నాగరాజు, మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, బత్తుల రమేష్‌రెడ్డి, పోతిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి, నడిగడ్డ నాగేంద్ర, కోదండరామయ్యయాదవ్, రామ్మోహన్‌యాదవ్, ఖాజాపీరా, అలెబాద్ పరమేష్, వెంకటరమణఆచారి, వెంకటరమణగౌడ్, మాధవరం స్వామి, గుడిపాడు వెంకటేష్, చల్లా వీరా, అనుదీప్, రమేష్‌గౌడ్, ఆర్.కృష్ణమోహన్, పోతుదొడ్డి పుల్లారెడ్డి, వెంకటేష్, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



టిడిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కోట్ల

### ఎన్నికల నియామావళిపై

# స్పష్టమైన అవగాహన ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉండాలని, ఆ ఉద్ధేశ్యంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. సో మవారం నగరంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉదయం మీడియా ప్రతినిధులకు, మధ్యాహ్నం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తేదీ, ఎన్నికల నోటిఫికేషన్ తేదీ వేర్వేరుగా ఉంటుందన్నారు. నోటిఫికేషన్ తేదీ నుంచి నామినేషన్లు వేసుకోవచ్చని స్పష్టం చేశారు. నోటిఫికేషన్ తేదీన ఉదయం 11.00గంటలకు నోటిఫికేషన్ పబ్లిష్ చేయడం జరుగుతుందని, ఆ వెంటనే నామినేషన్లు దాఖలు చేయవచ్చని, ఇందుకు సంబంధించిన ఆర్వో, ఏఆర్వో అధికారుల నోటీసు బోర్డు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో నోటిఫికేషన్ బోర్డులో ప్రదర్శించడం జరుగుతుం దన్నారు. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయం లో కేవలం మూడు వాహనాలు మాత్రమే కాన్వాయ్‌కు అనుమతించడం జరుగుతుందని, ఆర్వో ఛాంబర్ నుంచి 100మీటర్ల దూరంలో వాహనాలను నిలిపివేయాలని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థితో నలుగురిని మాత్రమే ప్రవేశించడానికి అనుమతిస్తామన్నారు. సెక్యూరిటీ డిపాజిట్‌కు సంబంధించి లో క్‌సభ ఎన్నికలకు రూ.25వేలు, అసెంబ్లీ ఎన్నికలకు రూ.10వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అయితే 50శాతం మాత్రమే నామినేషన్ వేసే సమయంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. డిపాజిట్ నగదు రూపంలోనైనా, ట్రెజరీ రిపిస్ట్ ద్వారా మాత్రమే చెల్లించాలని, చెక్కులు, డీడీల ద్వారా స్వీకరించడం జరగదన్నారు. అభ్యర్థులు పబ్లిక్ నోటీసులో తెలిపిన ప్రదేశాల్లో మాత్రమే పనిదినాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3.00గంటలలోపు మాత్రమే నామినేషన్లు వేయాలన్నారు. 3గంటలలోపు వచ్చిన అభ్యర్థులకు స్లిప్‌లు ఇచ్చి నామినేషన్లు వేసే అవకాశం కల్పిస్తామన్నారు. గుర్తింపు పొందిన పార్టీలకు అయితే అభ్యర్థి అయినా లేదంటే అభ్యర్థి తరపున అదే నియోజకవర్గానికి ఒక ప్రపోజల్ నామినేషన్ వేయవచ్చని, రిజిస్టర్ పార్టీకి, స్వతంత్ర అభ్యర్థులకు 10మంది ప్రపోజులు ఉండాలని, ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు పార్టీలు, ఇక్కడ గుర్తింపులేని పార్టీలను రిజిస్టర్ పార్టీగా గుర్తించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు నామినేషన్ ఫైల్ చేసిన సమయంలో డాక్యుమెంట్లు జతపరచకపోతే నామినేషన్ దాఖలుకు చివరితేదీ మధ్యాహ్నం 3 గంటలలోపే సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించాలని, లేకపోతే నామినేషన్లు తిరస్కరించేందుకు ఇదొక కారణంగా ఉందన్నారు. అర్థమయ్యే రీతిలో అఫిడవిట్ ఉండాలని, అభ్యర్థులు అఫిడవిట్‌లు తప్పుగా సమర్పిస్తే రిటర్నింగ్ అధికారులది బాధ్యత కాదని, వాటిపై విచారణ చేసే బాధ్యత ఆర్వోలపై ఉండదన్నారు. అభ్యర్థులు గత పదేళ్లలో ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం చేసినట్లు అయితే ప్రభుత్వానికి ఎటువంటి బకాయిలు పెండింగ్‌లో లేవని, నో డ్యూ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందని, ఫారం-ఎ, ఫారం-బీ ఒరిజినల్ కాపీలను ఆర్వోలకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పొలిటికల్ పార్టీలు ఒకరు ఇచ్చిన బిఫారం వెనక్కు తీసుకొని కొత్త వారికి ఇచ్చే అవకాశం ఉందని, అట్టి పరిస్థితుల్లో గతంలో ఇచ్చిన వ్యక్తి ఉపసంహరించుకుంటున్నామన్న ఆర్డర్ కూడా ఉండా లన్నారు. ఎన్నికల ప్రకటన రాగానే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు ఓటర్లను, కుల, మతపరంగా ఓట్లు అడిగినా, ఇతర అభ్యర్థుల ప్రచారానికి భంగం కలిగించినా ఎంసీసీ నియమాలను ఉల్లంఘించినట్లు అవుతుందన్నారు. ప్రతి అభ్యర్థి ప్రచారాలు నిర్వహించుకోవడానికి సమానంగా అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల ఖర్చులను పర్యవేక్షించడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు వారికి సంబంధించిన స్టార్ క్యాంపెయిన్ పేర్లను లిస్టులను ఇవ్వాలని, వారికి సంబంధించిన ఖర్చులను పర్యవేక్షిస్తామన్నారు. వాహనాల తనిఖీల్లో రూ.50వేలుకు మించి డబ్బు ఉంటే వాటికి సంబంధించి డాక్యుమెంట్లు చూపించాలని, ఈ ప్రక్రియ మొత్తం వీడియో కవరేజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సమాచార శాఖ డీడీ జయమ్మ, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి వెంకటలక్ష్మమ్మ, జిల్లా సహకార అధికారి రామాంజనేయులు, ఏపీడబ్ల్యుఐసీజెడ్ సోమశేఖర్‌రెడ్డి, హౌసింగ్‌పీడీ సిద్ధలింగమూర్తి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.



హాజరైన మీడియా, రాజకీయ పార్టీ ప్రతినిధులు



హాజరైన మీడియా, రాజకీయ పార్టీ ప్రతినిధులు

## అభిమానుల మధ్య కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ వాసు జన్మదిన వేడుకలు



అభిమానులు వాసును గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** కేంద్ర కాటన్ బోర్డ్ మాజీ డైరెక్టర్ తాలూకా టిడిపి నాయకులు చింతకుంటశ్రీనివాస్ రెడ్డి అలియాస్ వాసు సోమవారం తన జన్మదిన వేడుకను అభిమానుల సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు వాసు చేత కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయనకు కేక్ తినిపించారు. తమ అభిమాన నాయకుడు వాసుకు వారు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగారు. తదనంతరం వాసు జన్మదిన పురస్కరించుకొని పలువురు అభిమానులు రక్తదానం చేశారు.

## విషాదంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రిలోని ముత్యాలపాడు బస్టాండ్ వీధికి చెందిన పకీర్ మస్తాన్‌వలి (27)అతని సోదరిఇమాంబి (30) ప్రమాదవశాత్తు కుందునదిలో మునిగి చనిపోవడంజరిగింది. దీంతో విషాదంలోనున్న మస్తాన్‌వలి కుటుంబాన్ని ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సోమవారం పరామర్శించారు. మృతదేహాలను సందర్శించివారు ఎలా మృతి చెందారో ఆయన అడిగి తెలుసుకున్నారు. దుఃఖసాగరంలో ఉన్నకుటుంబ సభ్యులను పరామర్శించిఅన్ని విధాల ఆదుకుం టామని ఎమ్మెల్యే గంగుల నాని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అంతే విధంగా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంటా జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబూలాల్, మండల కోఆప్షన్ సభ్యులు జిక్కి గారి ఇబ్రహీం, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, రాష్ట్ర సేవా దళ్ కార్యదర్శి వెంకటరమణ, వైయస్సార్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ముల్లా ఖాదర్ బాషా, ఆ పార్టీ మండల యువజన సంఘ అధ్యక్షుడు పెయింటర్ షరీఫ్, పార్టీ నాయకులు గేట్ల మహబూ బ్ సాబ్, అబ్దుల్లా, షేక్ షబ్బీర్, మదార్వలి,ఉన్నారు.

## ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని చిదంబరరావు వీధిలో నివాసముంటున్న సురేంద్ర (22) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు సోమవారం ఉదయం సురేంద్ర ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సంఘటనపై వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తాగిన మైకంలో గొడవ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని గీతాముఖర్జీనగర్‌కు చెందిన సర్వేష్, అతని స్నేహితుడు శివుడు తాగిన మైకంలో గొడవ పడగా సర్వేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఆదివారం రాత్రి సర్వేష్, శివుడు మద్యం తాగారు. ఈ నేపథ్యంలో వారి మధ్య గొడవ జరగడంతో శివుడు బండరాయితో సర్వేష్‌పై దాడి చేశారు. దీంతో సర్వేష్ తలకు తీవ్రగాయలయ్యాయి. గమనించిన స్థానికులు 4వ పట్టణ పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకొని గాయపడిన సర్వేష్‌ను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సర్వేష్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు 4వ పట్టణ సీఐ శంకరయ్య తెలిపారు.

## ప్రజల భద్రత కోసమే ఫ్లాగ్‌మార్చ్..– జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్



ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** ప్జల భద్రతకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్‌మార్చ్ నిర్వ హించినట్లు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు. సోమవారం నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీ, ఎన్టీఆర్ బిల్డింగ్స్, ఉల్చాల వై.జంక్షన్‌లో కేంద్ర సాయుధ బలగాలైన సశస్త్ర సీమా బల్ సిబ్బందిలో కలిసి పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కర్నూలు డీఎస్పీ విజయశేఖ ర్, త్రీటౌన్ సీఐ మురళీధ ర్, 4వ పట్టణ సీఐ శంకరయ్య, ఎస్ఐ మన్మదవిజయ్, ఎస్ఐ మోహ న్‌కిషోర్ పాల్గొన్నారు.

## నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపై నియంతరణ కమటీ ఏర్పాటు చేయాలని ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డీఎస్పీ విజయశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర, కో–కన్వీనర్ రమేష్, నగర అధ్యక్షుడు శివకుమార్, పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి వై.సుజాత వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా హైపవర్ కమిటీని నియమించాలన్నారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు రాజశేఖర్, బ్రహ్మయ్య, దామోదర్, ఎర్రమల పాల్గొన్నారు.

# బెల్టు షాపులపై సివిల్ పోలీసులే మిన్న

**– గ్రామాలలో జోరందుకున్న బెల్టు షాపులు**
**– బెల్టు షాపులపై సెబ్ పోలీసులు పట్టించుకోరా..**

**మిద్దూరు, మేజర్‌న్యూస్ :** మిద్దురు మండల పరిధిలోని చెరకుచెర్ల గ్రామంలో అక్రమ బెల్టు దుకాణంపై ఎస్సై జగన్‌మోహన్ దాడి చేసి 60 క్వార్టర్లను సోమవారం పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు చెరకుచెర్ల గ్రామానికి చెందిన అరవింద్ అనే వ్యక్తి అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నాడని తెలిసి దాడి చేసి 60 క్వార్టర్లు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు ఒకవైపు బెల్టుషాపు నిర్వహిస్తుంటే కేసు నమోదు చేసిన బెల్టు షాపు నిర్వహించడం సివిల్ పోలీసుల వరుస దాడుల్లో కేసు నమోదు చేస్తున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేయటానికి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో వారు పట్టిపట్టనట్లు ఉన్నారని బెల్టు షాపు నిర్వహించుకోవడానికి వైన్‌షాపు నడిపే వారు క్వార్టరు పది రూపాయలు తీసుకొని రూల్స్‌కు విరుద్ధంగా అమ్మడం బెల్టు షాపులు జోరందుతున్నాయి. సివిల్ పోలీసులే వరుస దాడులు చేస్తూ కేసు నమోదు చేస్తున్నారు. అటు ఎక్సైజ్‌శాఖ వారు కాని సెబ్ పోలీసులు కాని మామూళ్ల మత్తులో ఉండి మండలంలో 22 గ్రామ పంచాయితీలలో దాదాపుగా అన్ని గ్రామాలలో బెల్టు షాపులు ఉన్నాయని ఏకంగా మండల కేంద్రంలో 4, 5 బెల్టు షాపులు ఉన్నాయని పక్కా సమాచారం. ఎక్కడెక్కడ ఎన్ని బెల్టు షాపులు ఉన్నాయో ఎక్సైజ్‌శాఖ, సెబ్ అధికారులకు తెలియకుండా పోలేదని పలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. గ్రామాలలో 24 గంటలు ఏ క్షణంలోనైనా మద్యం కావాలన్నా దొరుకుతుందని పలువురు తెలపారు. ఎక్సైజ్‌శాఖ, సెబ్‌కు నెల నెల మామూళ్లు అందుతున్నాయని ప్రచారం జరుగుతుంది. అందుకే దాడులు చేయడం లేదని ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పటికైనా బెల్టుషాపులపై సెబ్ అధికారులు దాడులు చేసి వైన్ షాపులలో ఒకే వ్యక్తికి 60 క్వార్టర్లు అధికంగా వసూలు చేస్తున్న వారిపై ఎక్సైజ్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రైల్వే అధికారుల నిర్లక్ష్యం

**– ఇద్దరు రైల్వే ప్రైవేటు కార్మికులు దుర్మరణం**
**– మరొకరికి తీవ్ర గాయాలు**
**– ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆర్‌పీఎఫ్‌డీ ఎస్.సి.మురళీక్రిష్ణ**





మృతిచెందిన గుజ్జుల కిష్టన్న, ఏకాశి ఓబులేసు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని మద్దికెర–తుగ్గలి రైల్వేస్టేషన్ల మధ్య సోమవారం రైల్వే లైన్‌కు మరమ్మతులు చేస్తున్న ఇద్దరు ప్రైవేటు రైల్వు కార్మికులను గుంతకల్లు నుంచి డోన్‌కు వెళ్తున్న రైలు(07288) తగలడంతో అక్కడిక్కడే దుర్మరణం చెందారు. మరో ప్రైవేటు కార్మికులు తీవ్రగాయాలకు గురయ్యాడు. మండలంలోని రాంపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల కిష్టన్న,(64), ఏకాశి ఓబులేసు (42), కొప్పు కాశిలతోపాటు మరికొంతమంది ప్రైవేటు కార్మికులు మద్దికెర–తుగ్గలి రైల్వేట్రాక్‌కు మరమ్మతు పనులు చేస్తూ ఉన్నారు. ఆ సమయంలో తుగ్గలి నుంచి మద్దికెర గూడ్స్ వెళ్తుంది. అలాగే మరోలైన్‌పై మద్దికెర నుంచి తుగ్గలికి రైలు వస్తుంది. ఆ సమయంలో రైల్వేలైన్ మరమ్మతులు చేస్తున్న ప్రైవేటు కార్మికులను రైలు తలగడంతో గుజ్జల కిష్టన్న, ఏకాశి ఓబులేసులు అక్కడికక్కడే మృతిచెందగా కొప్పు కాశి తీవ్రగాయాలకు గురయ్యాడు. ప్రైవేటు కార్మికులు రైల్వేట్రాక్‌పై మరమ్మతులు చేస్తున్న సమయంలో అక్కడ విధులు నిర్వహించే రైల్వే ఉద్యోగులు లేకపోవడం వల్లే ఇద్దరు కార్మికులు మృతిచెందారని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు. రైల్వే పనులను పరిశీలిస్తూ కార్మికులకు తగు జాగ్రత్తలను చెప్పాల్సిన వారు మృతిచెందారని చెబుతున్నారు. మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.30లక్షలు రైల్వే అధికారులు నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులైన రైల్వే అధికారులపై హత్యయత్నం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు నాగభూషణ్‌రెడ్డి, టీడీపీ నాయకులు తిరుపాల్‌నాయుడు సంఘటన స్థలానికి చేరుకొని మృతుల బంధువులను ఓదార్చారు. రైల్వేశాఖకు సంబంధించిన సీఆర్‌పీఎఫ్‌డీ డీఎస్‌సీ మురళిక్రిష్ణ, సీఐ, ఎస్ఐలు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జీవోను అమలు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టుకలు ఇళ్ల స్థలాల కేటాయిం గురించి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ జి.సృజనకు ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా కన్వీనర్ కె.నాగేంద్ర, కో–కన్వీనర్ రమేష్, నగర అధ్యక్షుడు శివకుమార్, జేఏసీ చైర్మన్ సత్యన్న, సీనియర్ నాయకులు పానుగంటి చంద్రయ్య, చిన్న రామాంజనేయులు, బసప్ప, ఏపీ బీజేపీ నాయకులు టి.జి.ప్రసాద్, పాణ్యం నియోజకవర్గ క్రాయదర్శి సుజాత వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో జర్నలిస్టులకు మూడు సెంట్ల స్థలం కేటాయింపు వెంటనే జరిగేందుకు వీలైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ గార్గేయపురంలో 603సర్వే నెంబర్‌లో స్థలాన్ని పరిశీలించామన్నారు. త్వరలో జర్నలిస్టులకు పట్టాలు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజెఎఫ్ నాయకులు చంద్రమోహన్, సునిల్‌కుమార్, శ్రీరామ్, బ్రహ్మయ్య, దామోదర్, నీలం సత్యనారాయణ, విజయ్‌కుమార్, రవి, ఎర్రమల, రాజశేఖర్, సురేస్, మధు, చెన్నయ్య, రమేష్, నరసింహ పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి వైసిపి ప్రభుత్వం

**– గోదాములను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా**
**– రైతుల అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తా**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** దేశానికి పట్టేడన్నం పెట్టే రైతన్నల సంక్షేమాభివృద్ధికి పెద్దపీఠ వేసి అనేకసంక్షేమ పథకాలతో రైతులను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న వైసిపి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కురుకుంద, బ్రహ్మణంతాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన రైతు గోదాములను ఎమ్మెల్యే శిల్పా ప్రారంభించారు. గోదాముల ప్రారంభోత్సవానికి హాజరైన శిల్పా కురుకుంద గ్రామంలో వైసిపి నాయకులు జిఎం మహబూబ్‌బాష, వెంకటేశ్వర్లు, కలాంలు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అలాగే బ్రహ్మణంతాపురం గ్రామంలో వైసిపి నాయకులు, సర్పంచ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతూ రైతు బాగుంటేనే మనం బాగుంటామని, రైతుల కోసమే బ్రహ్మణంతాపురంలో రూ. 40 లక్షలతో, కురుకుంద గ్రామంలో రూ. 75లక్షలతో రైతు గోదాములను నర్మించడం జరిగిందన్నారు. వ్యవసాయంలో రైతులకు సహకరిస్తు నూతన ఒరవడి ద్వారా రైతులు పంటలు సాగు చేసేందుకు రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయ అధికారులను అందుబాటులో ఉంచామని అన్నారు. అలాగే వీటి ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందించడంతో పాటు పెట్టుబడికి ఆర్థిక సహాయంఅందిస్తున్నామని అన్నారు. రైతును రాజుగా చూడాలన్నదే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను రైతు కష్టాలు తెలుసుకొని ప్రభుత్వ పథకాలతో సొంత నిధులు కేటాయించి సేవలందించానని అన్నారు. తాము చేసిన సేవా, అందించిన సంక్షేమ పథకాలే శ్రీరామ రక్షగా నిలిచి రానున్న ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అఖిలమ్మను అఖండ మెజారిటీతో గెలిపిస్తాం



భూమా అఖిల ప్రియ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వైకాపా కౌన్సిలర్ దంపతులు

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియను అఖండ మెజార్టీతో గెలిపిస్తామని వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన కౌన్సిలర్ దంపతులు బద్రి సుధాకర్ రెడ్డి బద్రి సుధామణులు అన్నారు. కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసు ఆధ్వర్యంలో సోమవారం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆమె భర్త భార్గవరామ్ సమక్షంలో పడకండ్ల రెండో వార్డ్ కౌన్సిలర్ బద్రి సుధామణి బద్రి సుధాకర్ రెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు వైకాపాను వీడి టిడిపిలో చేరారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే గంగుల నానికి వారు మేనమామ మేనత్తలు. తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంగా వారు మాట్లాడుతూ భూమా అఖిలప్రియకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, రానున్న ఎన్నికల్లో ఆమెను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని, ఎవరి బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. వారు చేరిన సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ టిడిపి మీద నమ్మకంతో మా నాయకత్వం నచ్చి వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో పడకండ్ల వైకాపా కౌన్సిలర్ దంపతులు చేరారన్నారు. టిడిపి వస్తేనే అందరికీ భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని ప్రజలు నమ్ముతున్నారన్నారు స్థానిక ఎమ్మెల్యే కౌన్సిలర్లకు స్వేచ్ఛ ఇవ్వకపోగా కమిషన్లు ఇచ్చేవారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఆళ్లగడ్డకు ఏమి చేశారని ఆమె ప్రశ్నించారు. మమ్ములను నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరిన వారందరికీ సంపూర్ణ సహకారం అందిస్తామని భూమాఅఖిలప్రియ స్పష్టం చేశారు.

# టిడిపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి




మాట్లాడుతున్న తెలుగుయువత నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మండల తెలుగుయువత అధ్యక్షుడు రంగస్వామినాయుడు.ప్రధాన కార్యదర్శి పూజారి లక్ష్మికాంతస్వామి అన్నారు. సోమవారం మండల టీడీపీ కార్యలయం నందు తెలుగుయువత కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రతి గ్రామంలో టీడీపీ పాలనలో జరిగి అభివృద్ధిని తెలుపుతూ వైసీపీ పాలనలో జరిగి ఆరాచకాలను ప్రజలకు వివరించాలని కోరారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు జగన్ పాలనలో జరిగి అన్యాయంను, నిరుద్యోగులకు కలిగిన నష్టంను వారికి తెలపాలన్నారు. ఇప్పటి నుంచే ప్రతి కార్యకర్త సైన్నికునిలా పనిచేసి టీడీపీ ఎన్నికలలో గెలిపించాలని కొరారు. గోనెగండ్ల మండలంలోని గ్రామాలలో తాగునీటి సమస్యను పరిస్కరించేందేకు గాను టీడీపీ హయంలో ఎంవీఎస్ స్కీం కింద రూ.13.50 కోట్లు మంజూరు చేశారని ఆర్డీఎస్ ప్రాజెక్టుకు రూ.2000 కోట్లు మంజూరు చేయించిన ఘనత మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిస్వామి. చిన్నస్వామి తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.

# స్థానికుడిని గెలిపిస్తేనే కర్నూలు అభివృద్ధి: టీడీపీ అభ్యర్థి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్న్యూస్ప్రతినిధి :** కర్నూలు వాసినైనా తనను గెలిపిస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అండగా ఉంటానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని 50వార్డు కొత్తపేటలో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం నిర్వహించారు.ప్రతిఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలతోపాటు ఆయన స్వయంగా రూపొందించని ఆరు గ్యారంటీల కరపత్రాలను ప్రజలకు అందించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. తమ కుటుంబం దశాబ్దాలుగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తోందన్నారు. స్థానికేతరులను గెలిపిస్తే ప్రయోజనం ఉండదన్నారు. కర్నూలులో గత పదేళ్లుగా ప్రజల సమస్యలను తాను చూస్తున్నాని, వీటన్నింటిని ఎలా పరిష్కరించాలో తన వద్ద ఒక ప్రణాళిక ఉందన్నారు. తన ఆరు గ్యారంటీలు అమలు చేస్తే 20ఏళ్లపాటు కర్నూలు ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లక్కీటు గోపి, వెంకటేశ్వర్లు,దశరథరామానాయుడు,మణిశంకర్నాయుడు, మద్దిలేటి, రుద్రప్ప,మధుసూదన్గుప్తా,వెంకటేశ్వర్లు,ఇమ్రాన్,రఫి,రాజాన్, నవీన్, శంకర్, సూర్యనారాయణ, భరత్, విక్రమ్సింగ్, ప్రశాష్ పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న టీజీ భరత్

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో త్రాగునీటి కోసం తీవ్ర కష్టాలు ఎదుర్కోవడంతో ఆ గ్రామ సర్పంచ్ నేట్ల మహేశ్వరి, వైఎస్ఆర్ సీపీ నాయకులు బొల్లవరపు శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే గంగుల బిజెంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన మండల పరిషత్ నిధుల నుండి త్రాగు నీటి కోసం బోర్లు వేయవలసిందిగా ఆదేశించారు. మండల నిధుల నుండి బోరు వేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ నేట్ల మహేశ్వరి విద్యుత్ సరఫరా చేసి కొత్త బోరును ప్రారంభించారు. గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించిన మండల అధ్యక్షుడు వీరభద్రునికి, సర్పంచ్ నేట్ల మహేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.



విద్యుత్ మోటార్ ను ఏర్పాటు చేస్తున్న సర్పంచ్ నేట్ల మహేశ్వర

# అమ్మ గెలుపు..అభివృద్ధికి మలుపు

★ పట్టణంలో బుట్టా తనయుడు ప్రతుల్ ప్రచారం

★ ఇంటింటా ఘన స్వాగతం



ప్రచారంలో బుట్టా ప్రతుల్

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్న్యూస్ :** అందరూ ఆశీర్వదించండి..అమ్మను గెలిపించండి..అభివృద్ధినిఆకాంక్షించండి..అంటూ అమ్మ గెలుపు కోసం ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక తనయుడు బుట్టా ప్రతుల్ సోమవారం నాలుగవ వార్డులో ఇంటింటా ప్రచారం చేపట్టారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మిగ నూరు నుండి నా తల్లి అయిన బుట్టా రేణుకను గెలపించి జగనన్నకు కాను కగా మన చేనేతలు అందరూ ఆశీర్వదించాలని కోరారు. ఐదేళ్లుగా 99 శాతం ఎన్నికల హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డి పేదలకు అందించే సంక్షేమ పలాలు యధావిధిగా కొనసాగుతాయన్నారు. నేతన్న నేస్తంలో ప్రతి కుటుంబానికి ఐదేళ్లలో 1.48 లక్షల రూపాయలు మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుని ఖాతాలో జమ చేశారన్నారు. ఎమ్మిగనూరులో ఉన్న చేనేతలను ఆదుకునేందకు మీ బిడ్డగా అమ్మను జగనన్న ఇక్కడకు పం పారన్నారు. ఆమ్మ గెలుపుతో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి జరుగుతుంద న్నారు. ఇంటింటా బుట్టా రేణుక తనయుడు బుట్టా ప్రతుల్కు ఘన స్వాగతం పలికారు. ఆయన ఆత్మీయ పలకరింపుతో ప్రచారంలో దూసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**వైకాపాలోనే రైతన్న రాజ్యం.. బుట్టా ప్రతుల్ : వృషభరాజుల బలప్రదర్శనలో ప్రథమ బహూమానం అందజేత.. వృషభరాజుల బలప్రదర్శన ఆరంభిస్తున్న ప్రతుల్ బుట్టా.. :** మహాశివరాత్రి ఉత్సవాల్లో బాగంగా నందవరం మండలంలో గురజాల గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాల్లో బాగంగా నిర్వహించిన వృషభరాజుల బలప్రదర్శనలో గెలిచిన వృషభరాజుల యజమానులకు ప్రథమ బహుమతిని అందించిన బుట్టా రేణుక తనయుడు బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజన్న కుటుంబం అధికారంలో ఉంటేనే రైతులు అనందంగా ఉంటారని పేర్కోన్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో జలయజ్ఞ ప్రదాత వైఎస్ రాజశేఖర్రెడ్డి ఎలా అన్నదాతల గురించి ఆలోచించారో అలానే అయన తనయుడు మన జగనన్న కూడా అన్నదాతల కోసం పరితపిస్తారన్నది మన ఐదేళ్ల పాలనతో అర్థం అయ్యిందన్నారు.ఇలాంటి నాయకుడు పాదం మోపి పాలన చేస్తుంటే రానున్న ఏళ్లన్ని రైతన్నవే అన్నారు. పాలనలో మార్పు తెచ్చి రైతులకు భరోసాను నింపిన నేత మన జగనన్న కదా.. అయనకు తోడుగా ఉంటూ రైతులు కూడా మనముందున్న ఎన్నికలో ఇక్క డి నుండి అమ్మ బుట్టా రేణుకను జగనన్నకు గెలిపించి పంపాలన్నారు. మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ..

**11వ వార్డులో మాజీ ఎమ్మెల్యే బీవీ ప్రచారం**



11వ వార్డులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న జయనాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బీవీ. జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. 11వవార్డులోఆ వార్డు ఇంచార్జి జహంగీర్ బాషా ఆధ్వర్యంలో బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. టీడీపీ హయాంలోనే మైనారిటీలకు పెద్దపీట్ట వేయడం జరిగిందన్నారు. సీఎం పాదయాత్ర సమయంలో సీఎం జగన్ ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని హామీతుంగలో తొక్కారని విమర్శించారు. టీడీపీ హయంలో 38 వేలకు పైగా మైనార్టీ వధూవరులకు దులహన్ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తే, వైసీపీ అందులో ఐదు శాతం కూడా చేయలేదన్నారు.టీడీపీ అధికారంలోకి వస్తే 18 ఏళ్లు దాటినా ప్రతి మహిళకు రూ. 1500 చెల్లిస్తామని, మహిళలకు ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఏర్పాటు చేస్తామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఎంతమంది పిల్లలు ఉన్నా చదువుకున్న వారికి రూ. 15 వేలు చెల్లిస్తామని చెప్పారు. అలాగే 50 ఏళ్లకే రూ. 4 వేలు పింఛన్ తో పాటు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుగ్గన ఇంటికి వెళ్ళేందుకు సిద్ధంగా ఉండూ..

**– టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల –కోట్ల సమక్షంలో భారీ చేరికలు**

**డోన్, మేజర్న్యూస్ః** బుగ్గన ఇంటికి వెళ్ళేందుకు సిద్దంగా ఉండాలంటూ డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుగ్గనను ఇంటికి పంపించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన రోజు నుంచి నిరంతరం ప్రజలతో మమేకం అవుతున్నామని, బుగ్గనకు రోజులు దగ్గర పడ్డాయని కోట్ల విమర్శించారు. ముందుగా పట్టణంలోని మాజీ సర్పంచ్ పెద్దకేశవయ్యగౌడ్ స్వగృహానికి చేరుకొని కుటుంబ సభ్యులతో కలిసి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దకేశవయ్యగౌడ్, మాజీ ఎంపిపి శేషఫణిగౌడ్ కుమారులు టిడిపి గెలుపు కృషి చేస్తామన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక సాయిఫంక్షన్ హాల్లో డోన్ మండలంలోని బి.రామదుర్గం గ్రామానికి చెందిన సుమారు 70 కుటుంబాలు కోట్ల సమక్షంలో వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే ప్యాపిలి మండలంలోని కలచట్ల, ఎర్రగుంట్లపల్లె గ్రామాల నుండి రమేష్రెడ్డి ఆధ్వర్యంలో సుమారు వంద కుటుంబాలకు పైగా పెద్ద ఎత్తున వైకాపా నాయకులు, కార్యకర్తలు కోట్ల జయసూర్యప్రకాశ్రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదేళ్ళకాలంలో అప్పుల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశామని చెబుతున్నారే తప్పా, చేసిన అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ల ద్వారా కమీషన్ల రూపంలో దండుకున్నారని విమర్శించారు. బేతంచెర్ల పట్టణంలో మైనింగ్ చేస్తున్న వ్యాపారులపై తప్పుడు కేసులు బనాయించి, ఇబ్బందులకు గురిచేస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఇక డోన్ నియోజకవర్గంలో



టిడిపిలో చేరిన బి.రామదుర్గం గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు

వైకాపా చేస్తున్న అరాచకాలను చూసి తట్టుకోలేక వైకాపా వద్దంటూ రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతాయన్నారు.నియోజకవర్గంలో వైకాపా ఫ్యాన్ గుర్తు లేకుండా చేసి టిడిపి జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్రెడ్డి ఇంటికి వెళ్ళే సమయం ఆసన్నమైందని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, వ్యవస్థలను దారుణంగా విస్మరించి, ప్రజలపై లక్షల కోట్లు అప్పు భారాన్ని మోపిన జగన్మోహన్రెడ్డి ఇంటికి వెళ్ళేందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గంలో టిడిపి జెండా రెపరెపలాడాలంటే పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పోరాడితే విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వై.నాగేశ్వరరావుయాదవ్, కోట్రికే ఫణిరాజ్, వలసల రామకృష్ణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టిఈ.కేశన్నగౌడ్, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, యువనేత కోట్ల రాఘవేంద్రరెడ్డి, న్యాయవాది శీలం భాస్కర్నాయుడు, వెంకటరమణఆచారి, ఓబులాపురం శేషిరెడ్డి, ఓంప్రకాష్, అర్షద్, బోయ సంజీవ, బి.రామదుర్గం జయరాముడు, బి.రామదుర్గం ఈశ్వరయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య



# బీసీజెఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బీసీ

**– కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి – ప్రజల కోసమే బీసీ కుటుంబం**

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి నియోజకవర్గ కార్మిక, కర్షకుల సంక్షేమం కోసం సోమవారంనాడు తన సొంత నిధులతో బీసీజెఆర్ వెల్ఫేర్ ట్రస్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ పొట్టకూటి కోసం ఏదో ఒక వృత్తిపని చేస్తూ బ్రతుకుతున్న వారికి ఏదైనా అనుకొని ప్రమాదం జరిగిన గాయపడిన, మరణించిన వారి కుటుంబ సభ్యుల బాధ వర్ణనాతీతంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా కుటుంబ పెద్దదిక్కు కోల్పోయిన వారి కుటుంబాల పరిస్థితి మరింత దుర్భరంగా మారుతుందన్నారు. ఇలాంటి ఎన్నో కుటుంబాల పరిస్థితిని చూసి ఎంతో మంది కార్మికులు ప్రమాదానికి గురయితే వెంటనే డబ్బులు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని అందుకే 25లక్షల రూపాయలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు కుల మత రాజకీయాలకు అతీతంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తాను చిన్నప్పటి నుండి



భీమా నమూనా కార్డును విడుదల చేస్తున్న దృశ్యం

కార్మిక సోదరులను చూస్తూ వారి కష్టాలను చూస్తూ వాళ్లందరితో కలిసి పెరిగానని వారి కోసమే ఈ కార్మిక భీమా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వీటిలో గౌండా, పాలిష్ కటింగ్, కార్పెంటర్‌లు, పెయింటర్లు, ఎలక్ట్రీషియన్లు, ఆటో డ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లు, ఆటో మొబైల్ మెకానిక్‌లు , టైలర్స్ వంటి వృత్తి పనులు చేసుకొనే వారికి ఏదైనా ప్రమాదం జరిగితే వైద్య ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయల తక్షణ సహాయం దురదుష్టవశాత్తు ప్రమాదంలో మరణించిన వారికి 1లక్ష రూపాయల పరిహారం వెంటనే అందజేస్తామన్నారు. ఇందు కోసం బనగానపల్లె నియోజకవర్గంలో వివిధ వృత్తి పని చేసే కార్మికులు బీసీజెఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ కమిటీ సభ్యుల ద్వారా కానీ


కార్యక్రమానికి హాజరైన కార్మికులు

నేరుగా కానీ సభ్యత్వం తీసుకొనుటకు నమోదు చేసుకోగలరని ఏదైనా ప్రమాదం జరిగితే ట్రస్ట్ కమిటీ సభ్యుల ధృవీకరణ మేరకు తక్షణ పరిహారం అందించడం జరుగుతుందన్నారు. 9రకాల వృత్తుల వారందరికీ ఈ భీమా వర్తిస్తుందని కావున ఆసక్తి గల వారు రిజిస్ట్రేషన్ కొరకు బీసీజెఆర్ ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది మాధవ రెడ్డి, 917778235 , దస్తగిరి 7680874408లను సంప్రదించగలరని వీరే కాకుండా మరో నాలుగు వృత్తి పనుల వారికి కూడా కార్మిక భీమా అందిస్తున్నామని వెల్డర్స్, హోటల్‌లో పని చేసే కార్మికులు కుమ్మరి, ఫోటో గ్రాఫర్స్ కూడా ఈ భీమాకు అప్లై చేసుకోవచ్చని తెలిపారు.

# నంద్యాల ఫిజియోస్‌కు ఉత్తమ జాతీయ అవార్డు



అవార్డ్ అందుకుంటున్న డాక్టర్ కాటసాని శివబాలిరెడ్డి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** భారత ఫిజియోథెరపిస్టుల సంఘం అధ్వర్యంలో డెహ్రాడూన్ జరిగిన 61వ జాతీయ మహా సభలలో నంద్యాల జిల్లాను ఉత్తమ ఫిజియోథెరపీ జిల్లాగా ఎంపికచేయడం జరిగింధని నంద్యాల జిల్లా ఫిజియోథెరపిస్టుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి విజయ్ తెలిపారు. ఈ మహా సభలకు హాజరైన డాక్టర్ కాటసాని శివబాలిరెడ్డి నంద్యాల జిల్లా తరుపున అవార్డును అందుకున్నారని తెలిపారు. నంద్యాల జిల్లా ఫిజియోస్ 2023లో చేసిన సేవలను గుర్తించి జాతీయ అవార్డుకు ఎంపీక చేసిన సీఈసీ సభ్యులకు నంద్యాల జిల్లా ఫిజియోథెరపిస్టుల సంఘం ట్రెజరర్ డా.జగదేశ్వర రెడ్డి ధన్య వాదాలు చెప్పారు. అవార్డ్ అందుకున్న నంద్యాల జిల్లా ఫిజియోథెరపిస్టుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ కాటసాని శివబాలిరెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు డా.కిషోర్ కుమార్, డా.లక్ష్మీనారాయణ,డా.చరణ్, డాక్టర్ ప్రసాద్ ప్రోత్సాహం వల్లే సాధ్యమైందని, అలాగే నంద్యాల ఫిజి యోస్ సహాయసహకారాలు అందించారని, ఈ విజయం కు సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# బ్రహ్మగుండం క్షేత్రం హుండీ లెక్కింపు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మహశివరాత్రి బ్రహ్మోత్సవాల్ల భాగంగా శ్రీకామేశ్వరిసహిత బ్రహ్మగుండేశ్వరస్వామి తాత్కాలిక హుండినీ సోమవారం ఆలయ చైర్మన్ బొమ్మన పెద్దిరెడ్డి, ఆలయ అధికారి ఆంజనేయులు ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించారు.స్వామి వారిహుండీ రూ.70,900లు, అమ్మవారి హుండీ రూ.35,561లు కలిసి మొత్తం రూ.1,06,461లు వచ్చిందన్నారు. 2023 సంవత్సరం కంటే ఈ ఏడాది రూ.5,127ల ఆదాయం హుండీ ఆదాయం పెరిగినట్లు ఆలయ ఈఓ ఆంజనేయులు తెలిపారు.


హుండీని లెక్కిస్తున్న చైర్మన్, ఈఓ, సిబ్బంది

# బ్రహ్మగుండంలో హోరాహోరీగా బండలాడుగు పోటీలు

**మొదటి విజేత దొడ్డికాటి తిరుమలేష్, ఉప్పరి సుందరప్ప వషభాలు**


బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** మండల కేంద్ర సమీపంలోని మూడు కిలోమీటర్ల దూరంలో వెలసిన శ్రీకామేశ్వరిసహిత బ్రహ్మగుండేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అంతర్ రాష్ట్రస్థాయిల ఒంగోలు జాతి వృషభాల బండలాగుడు పోటీలు సోమవారం కొనసాగాయి. ఈ పోటీలలో12 జతల వృషభాలు పాల్గొన్నాయి. ముందుగా బ్రహ్మగుండం ఆలయ చైర్మన్ బొమ్మన పెద్దిరెడ్డి మొదటి జత వృషభాలకు పూజలు చేసి, చర్నకోల చేతబట్టి ప్రారంభించారు. రెండవ జత వృషబాలకు వైకాపా నియోజకవర్గ యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి తలకు రుమాలు కట్టి, చేతికి చర్నకోల పట్టగా, మూడవ జతకు మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు. మొదటి బహుమతిని వల్కూరు, పందికోన గ్రామాలకు చెందిన దొడ్డికాటి తిరుమలేష్, ఉప్పరి సుందరప్పల వృషభాలకు వెల్దుర్తి మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా రూ.50వేలు అందించారు. 2వ బహుమతి తోట తిరుపాల్‌రెడ్డి వృషభాలు కల్లూరు మండలం, ఉలిందకొండ గ్రామానికి చెందిన రమణకు రూ.40వేలు, 3వ బహుమతి పిఆర్. పల్లె గ్రామానికి చెందిన మంగలి నాగయ్య వృషభాలు, కొత్తకోట రహిమాన్ వృషభాలకు రామకృష్ణారెడ్డి, మహేశ్వర హోటల్ మేఘన జీన్స్ మరియు రత్నపల్లి రామలింగారెడ్డి మనవళ్ళు రూ.30వేలు అందించారు. 4వ బహుమతిని కొత్తకోట గ్రామానికి చెందిన డాక్టర్ గురుప్రసాద్, పిఆర్.పల్లి శ్రీరాములుయాదవ్ వృషభాలకు రియల్ ఎస్టేట్ వ్యాపారి బొంబాయి భాష మరియు చెప్పులషాపు వెంకటేశ్వర్లు రూ.20వేలు అందించారు. 5వ బహుమతిని దొడ్డికాటి తిరుమలేష్ వృషభం, ఉప్పరి సుందరప్ప వృషభాలకు శ్రీరాఘవేంద్ర ట్రేడర్స్ సీడ్స్ ఫెస్టిసైడ్స్ యజమాని రూ.10వేలు అందించారు. గెలుపొందిన నగదుతోపాటు ప్రతి ఒక్కరికి స్వామి వారి చిత్రపటాలను అందించారు. కన్సోలేషన్ బహుమతుల కింద ఏడు జతల వృషభాలకు మూడు వేలు రూపాయల చొప్పున రూ.21వేలు కొద్దిమంది దాతలు ముందుకు వచ్చి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్రహ్మగుండం ఆలయ చైర్మన్ బొమ్మన సుబ్బారెడ్డి, ఆలయ చైర్మన్ బొమ్మన పెద్దిరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, జడ్పిటిసి సుంకన్న, బొమ్మన రఘురెడ్డి, ఎం.అనీల్‌రెడ్డి, వడ్ల ఎల్లయ్య, ముత్యాల దేవరాజ్, రత్నపల్లి భాస్కర్‌రెడ్డి, వార్డు మెంబర్ చాకలి మధు, చాకలి వెంకట్రాముడు, తదితరులు పాల్గొన్నారు.


బహుమతి ఇస్తున్న బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, బొమ్మన పెద్దిరెడ్డిలు

# అక్క చెల్లెమ్మల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మహిళలు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** అక్క చెల్లెమ్మల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ముందు కెళ్తుందని, వైఎస్సార్ చేయూత ద్వారా జగన్న ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో వైఎస్సార్ చేయూత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళా సాధికారత పట్ల ఇంత చిత్త శుద్ధి చూపిన ప్రభుత్వం దేశ చరిత్రలోనే మరోకటి లేదన్నారు. 45నుండి 60ఏళ్ల మధ్య గల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అక్క చెల్లెమ్మలకు ఒక తోడబుట్టిన అన్నలా, తమ్ముడిలా తోడుగా ఉంటూ, ఆదామ మార్గాలను సైతం చూపిస్తూ, వైఎస్సార్ చేయూత ద్వారా రూ.18,750లు చొప్పున అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. అందులోభాగంగానే పత్తికొండ మండలానికి 4,150మంది రూ. 7కోట్ల 78లక్షల చెక్కును ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాసు, జెడ్పీటీసీ ఉరుకుందమ్మ, మాజీ సర్పంచు సోమశేఖర్, మండల కన్వీనర్ కారం నాగరాజు, ఎంపిడిఓ రామారావు, వెలుగు ఏపిఎం మధుబాబు, ఎంపిటీసీలు నీలకంఠ, నెట్టేకల్ వైఎస్సార్ అనుబంధ విభాగాల అధ్యక్షురాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం

**ప్రజా సంకల్పయాత్రలో జగన్ మండల ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగమే..**

**రూ.23 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమిపూజ**

**2024 ఎన్నికల్లో జగనన్నకి అండగా నిలుద్దాం**

**పత్తికొండ నియోజకవర్గంలో రెండవసారి వైకాపా జెండాను ఎగురవేద్దాం..**

**పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** ఎన్నో దశాబ్దాల కాలం నుండి వెల్దుర్తి నుండి చెరుకులపాడు మీదుగా క్రిష్ణగిరికి వెళ్ళాలంటే పాలహంద్రినదిపై ఉన్న చిన్న వంతెన ద్వారా ఎన్నో కష్టాలు పడవలసి వచ్చేదని ఆ కష్టాల నుండి ప్రజలను, ప్రయాణికులను తప్పించడానికి ఆనాడు ప్రతిపక్ష నేతగా ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వెల్దుర్తి మండల ప్రజల కష్టాన్ని ఆయన దృష్టికి తీసుకురావడంతోనే నేడు ముఖ్యమంత్రి హోదాలో వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకమైన చొరవతో రూ.23కోట్లతో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అందులో భాగంగానే సోమవారం చెరుకులపాడు గ్రామంలో పాలహంద్రి వద్ద బ్రిడ్జి నిర్మాణం కొరకు భూమిపూజ నిర్వహించడం జరిగిందని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.శ్రీదేవమ్మ అన్నారు. ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణం కొరకు భూమిపూజ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మకు గ్రామానికి చేరుకోగానే గ్రామ నాయకులు, ప్రజలు, మహిళలు పూలవర్షం కురిపిస్తూ, మేళతాళాలతో బాణసంచా కాల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వైస్ ఎంపిపి బత్తిన రాజేశ్వరి ఇంటికి ఎమ్మెల్యే వెళ్ళడంతో వారు ఎమ్మెల్యేకు గజమాలతో సత్కరించారు. అనంతరం సర్పంచ్ రాములమ్మ, వైస్ ఎంపిపి రాజేశ్వరిలతో కలిసి పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ చేతుల మీదుగా భూమి పూజ చేశారు. అనంతరం ప్రొక్లైన్ యంత్రాన్ని నడిపి పనులను ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు క్రిష్ణగిరి, వెల్దుర్తి, దేవనకొండ మండలాలకు రాకపోకలను సాగించేందుకు ప్రజలకు, ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందికరంగా ఉండేదని, ఆయా మండలాలకు విధుల నిమిత్తం వెళ్ళే అధికారులు, పాఠశాలలకు వచ్చే విద్యార్థులు అతికష్టం మీద వాగును దాటేవారని, ఇదే విషయాన్ని ప్రజాసంకల్ప యాత్రలో అప్పటి ప్రతిపక్షనేత వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికి చెరుకులపాడు గ్రామం మీదుగా వెళ్ళినప్పుడు ప్రజల ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వివరించడం జరిగిందని, ప్రజల కష్టాన్ని గుర్తించి సిఎం జగన్ ఇచ్చిన హామీని గుర్తుచేయడంతో అందుకు ఫలితంగానే నేడు రూ.23కోట్ల నిధులతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టబోతున్నామ న్నారు. అదే విధంగా రాబోయే రోజులలో పత్తికొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో పయనించాలన్నా, సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందాలన్నా త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైయస్ఆర్ పార్టీ జెండాను నియోజకవర్గంలో ఎగురవేసి, సిఎం జగన్‌కు కృతజ్ఞత తెలుపుకోవాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల వైకాపా అధ్యక్షులు బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్బి వెంకటరాముడు, క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, యువ నాయకులు కంగాటి రామ్మోహన్‌రెడ్డి, వెల్దుర్తి సింగిల్ విండో అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, జడ్పిటిసి సుంకన్న, ఆర్‌అండ్‌బీ ఈఈ సురేష్, డిఈ రుక్మిణీ, ఏఈ విజయభారతి, ఎస్.బోయినపల్లె వైకాపా యువ నేత నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ మాలిక్‌భాష, పట్టణ వైకాపా కన్వీనర్ వెంకట్‌నాయుడు, ఎస్.పేరెముల సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, సర్పరాజపురం వెంకటేశ్వరరెడ్డి, బుక్కాపురం శంకర్‌రెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, రామళ్ళకోట రాధాకృష్ణారెడ్డి, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, సూదేపల్లె వెంకటేశ్వరరెడ్డి, కలుగొట్ల రామాంజినేయులు, బోగోలు కమలాకర్, వెల్దుర్తి మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బ్రిడ్జి నిర్మాణపనులకు శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, నాయకులు


భూమిపూజ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

## 21వ వార్డులో బాబుష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ


ప్రజలతో మాట్లాడుతున్న గౌరుచరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ పరిధిలోని 21వవార్డులో సోమవారం బాబుష్యూరిటీ –భవిష్యత్తు గ్యారంటీ, బాబుసూపర్ 6 డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటూ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం ఖాయమన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాఘవేంద్రరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, వంగాల జనార్ధన్‌రెడ్డి, నాగమణి, బాబురాజు, సువర్ణ, లలిత, భరత్‌నాయక్, మధునాయక్, దివాకర్‌రెడ్డి, అమర్, రవి, ప్రకాష్, మురళి, చెంచురెడ్డి, వెంకటేష్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీతోనే దేశాభివృద్ధి

### –బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ


బీజేపీలో చేరుతున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** బీజేపీతోనే దేశ అభివృద్ధి జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ అన్నారు. విజయవాడ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా మంత్రాలయం అసెంబ్లీ అర్చకులు రాఘవేంద్ర కులకర్ణి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కులకర్ణి మాట్లాడుతూ బీజేపీ వైపు ప్రజలు చూస్తున్నారన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతను కృషి చేస్తానన్నారు. తనకు పార్టీలో సముచిత స్థానం కల్పించిన రాష్ట్ర అధ్యక్షురాలు, జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రనా కార్యదర్శి, రాయలసీమ జోన్ ఇన్‌చార్జి బిట్ర శివనారాయణ పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంలో కర్నూలు రూపురేఖలు మారుస్తా

### – వైసీపీ కర్నూలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్‌బాష


మాట్లాడుతున్న ఇంతియాజ్‌బాష

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరాన్ని అభివృద్ధి, సంక్షేమంతో రూపురేఖలు మారుస్తానని వైసీపీ కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్‌బాష పేర్కొన్నారు. సోమవారం నగరంలోని కొత్తపేట కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నవరత్నాలతో ప్రజల ఆర్థికాభివృద్ధి పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్ తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కర్నూలు నగరానికి చెందిన తాను విద్యాభ్యాసం కర్నూలు నుంచే ప్రారంభమైందన్నారు. కర్నూలు నగరంలో విద్యా, ఉపాధి అవకాశాలతో నిరుద్యోగులు, మహిళలకు భరోసా కల్పిస్తామని తెలిపారు. నగర ప్రజలు వైసీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## శ్రీరామకృష్ణ విద్యాసంస్థలకు అరుదైన గౌరవం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:** విద్యార్థులను పారిశ్రామికంగా ఎదగాలనే ఉద్దేశంతో మన ప్రధానమంత్రి పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం 2016లో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న అటల్ ఇన్నోవేషన్ సెంటర్‌లో భాగంగా అనంతపురంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అటల్ ఇన్నుబేషన్ సెంటర్ ఏఐసి–ఎస్‌కె యు ప్రారంభమైంది. దీనికి అనుసంధానం అవుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక రాష్ట్రాలలోని డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలో దాదాపు 68కళాశాల వాళ్లు ఏఐసీ–ఎస్‌కెయు వారితో ఒప్పందం మేరకు 2023 సంవత్సరంలో ఫ్యాకల్టీ శిక్షణ సెషన్స్ నిర్వహించారు. ఆయా కళాశాలలో కల్పించబడిన వసతులను స్వయంగా పర్యవేక్షించిన ఏఐసీ–ఎస్‌కెయు ర్యాంకింగ్ పద్ధతిలో అవార్డులను ప్రధానం చేశారు. ఈ తెలుగు రాష్ట్రాల నుంచి ఎంఓయు తీసుకున్న కళాశాల ఎకో సిస్టం ఇన్ ఎమర్జెన్సీ విభాగంలో శ్రీరామకృష్ణ విద్యాసంస్థలకు మొదటి అవార్డు రావడం జరిగింది. ఈనెల 9,10 తేదీలలో అనంతపురంలోని శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో ఎస్‌కెయు స్టార్ట్ అప్ జాతర జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా రమణ రామనాథం, నాగభూషణ్‌రాజు, తదితరులు అవార్డు ప్రధానం చేశారు.

విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు మన కళాశాలకు రావడం చాలా సంతోషంగా ఉందని మన ప్రధానమంత్రి చేసిన ఈ ఆలోచన చాలా స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ఇందులో భాగమయ్యే ప్రతి విద్యార్థి ఎంతో సృజనాత్మకతన కలిగి ఉండడమే కాకుండా ఒక పరిశ్రమ నెలకొల్పి భవిష్యత్తులో చాలా మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగలరని ఈ అవార్డు తనపై ఇంకా బాధ్యతను పెంచుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదల ధ్యేయంగా నడుపబడుతున్న ఈ విద్యాసంస్థలకు ఈ అవార్డ్ మరింత గౌరవం పెంచుతుందని అన్ని రంగాలలో విద్యార్థినీ విద్యార్థులను అభివృద్ధి చేయడం కోసం కావాల్సిన సహకారాలు అందజేస్తామని తెలిపారు.

## ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం

**కర్నూలు, నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్ అన్నారు. సోమవారం నగరంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు అర్జీలను సమర్పించారు. హెచ్‌ఎఫ్‌ఏ క్యాటగిరి–2 కింద స్థిర నివాసం కల్పించాలని షేక్‌రేష్మాబేగం కోరారు. మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీలో నీటి విడుదల సమయాన్ని మార్చాలని జమీర్‌అహ్మద్ వినతిపత్రం అందజేశారు. రోడ్లు, కాలువలు నిర్మించాలని మారుతినగర్‌కు చెందిన ఆర్.వి.ప్రసాద్ కోరారు. అనంతరం మున్సిపల్ అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ మాట్లాడుతూ ప్రజలు అందించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ వేణుగోపాల్, ఇన్‌చార్జి డిప్యూటీ సిటీ ప్లానర్ సంధ్య, మేనేజర్ చిన్నరాముడు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన 200ల కుటుంబాలు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ పరిధిలోని వార్డులలో వైసీపీ నాయకులు టీడీపీ నాయకులు సోమవారం పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. 35వవార్డు శివప్పనగర్‌కు చెందిన వీప్తి బుల్లెట్ సుంకన్నతోపాటు మరో 200ల కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. గౌరు దంపతుల సమక్షం వారు టీడీపీలో చేరారు. టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుంకన్న, తరుణ్, మారెప్ప, కడమంచి హంపి, భద్ర, చిన్న జమ్మన్న, శివ, యువరాజు, డొక్కా ఆది, కొంద్ర మల్లేష్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.


పార్టీలో చేరుతున్న దృశ్యం


మాట్లాడుతున్న ఎస్వీ మోహన్‌రెడ్డి

## ఇంతియాజ్‌బాషను భారీ మెజార్టీతో గెలిపించండి

### – మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి ఇంతియాజ్‌బాషను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి కోరారు. సోమవారం నగరంలోని మజీద్ ఏ సమ్మద్‌లో ముస్లిం సోదరులతో, మత పెద్దలతో ఇంతియాజ్‌బాష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జగనన్న ప్రకటించిన మైనార్టీ వర్గానికి చెందిన ఇంతియాజ్‌బాషను గెలిపించుకుందామన్నారు. అనంతరం ముస్లిం మతపెద్దలు ఇంతియాజ్‌బాష, ఎస్వీ మోహన్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు.

## 13న జడ్పీ స్థాయి సంఘాల సమావేశం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం ఈ నెల 13న బుధవారం ఉదయం 11.00గంలకు జిల్లా పరిషత్‌లోని మినీ సమావేశం భవనంలో నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో నాసరరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయం, సాంఘిక సంక్షేమం, విద్యా, వైద్యం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, ఆర్థిక ప్రణాళిక పనులపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని జడ్పీటీసీ సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు.

## శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

సాగిన బ్రహ్మోత్సవాల వేడుకల్లో ఒకటి, రెండు చిన్న సంఘటనలు, అపశ్రతులు మినహాయిస్తే బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా పూర్తయ్యాయి.సామాన్య భక్తులే లక్ష్యంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నే భాగాన్ని దేవస్థానం కల్పించింది. ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు,వేద పండితుల సూచనలతో స్వామి,అమ్మవార్ల ప్రత్యేక పూజలు, హెూమాలు, ఉత్సవాల నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా మల్లన్న స్వామి కరుణతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయటంలో ఈవో పెద్దిరాజు సఫలీకృతుడయ్యారు.11 రోజులపాటు సాగిన బ్రహ్మోత్సవాల నిర్వహణలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ త్వరగా స్వామిఅమ్మవార్ల దర్శన భాగ్యం కలిగేలా చేశారు. నంద్యాల జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, దేవస్థానం చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి,ఈవో పెద్దిరాజు,ఉమ్మడి జిల్లాల అధికారులు, దేవస్థానం అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ.. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ..గత అనుభవాలను పరిగణలోకి తీసుకుని ఆయా విభాగాధికారులకు ప్రత్యేక విధుల్లో ముందస్తుగానే దిశా నిర్దేశాలు జారీ చేశారు.భక్తులకు ప్రత్యేక ఏర్పాట్ల కల్పనలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీ ప్రణాళికను అమలు చేశారు.ఫలితంగా లక్షలాది మంది భక్తులకు మల్లన్న దర్శనం భాగ్యం కలిగింది.శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్ల పూజలు, వైభవంగా వాహన సేవల నిర్వహణ, సాంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాల సమర్పణ కార్యక్రమాలు, భక్తులకు అనేక ఏర్పాట్ల విషయంలో అన్ని శాఖల సమన్వయంతో ఆయా ఏర్పాట్లను కల్పించారు. చలువ పందిర్లు, శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్, శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ,క్యూలైన్ల నిర్వహణ, అన్న ప్రసాదాల వితరణ, లడ్డు విక్రయాలు, ప్రధానంగా త్రాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, పుణ్యస్నానాలు, జల్లు స్నానాల ఏర్పాటు, విద్యుత్ దీపాల, పుష్పలంకరణలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి మానిటరింగ్ చేస్తూ బ్రహ్మోత్సవాలను విజయవంతంగా ముగించారు.


కైలాస ద్వారం వద్ద ఏర్పాట్లపై భక్తులతో సంభాషిస్తున్న ఈవో పెద్దిరాజు

### శ్రీశైల బ్రహ్మోత్సవాల్లో పోలీసు సేవలు భేష్

### భక్తుల భద్రతే ధ్యేయంగా ఖాకీల

విధులు..అలుపు,సొలుపు లేకుండా రేయింబవళ్లు శ్రమ..పకడ్బందీగా పోలీసుల పహారా..ఎండ తాపాన్ని లెక్క చేయకుండా పోలీసుల సేవలు... భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామిపై భక్తితో వేసవి తాపాన్ని లెక్క చేయకుండా మల్లన్న బ్రహ్మోత్సవాల్లో నల్లమల కొండలు, గుట్టలు ఎక్కి దాదాపు 8 లక్షల మంది భక్తులు శ్రీశైలం చేరుకుని స్వామివారిని దర్శనం చేసుకున్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో వారికి సేవలదించడం, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, వాహన పార్కింగ్, అత్యవసర సమయంలో స్పందించిన తీరుపై ప్రశంసలు లభిస్తున్నాయి.గతంలో ఎన్నోసార్లు శ్రీశైలం ఘాట్ రోడ్డులో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నా, ప్రస్తుతం అలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా జాగ్రత్తలు చేపట్టడం విశేషం.ప్రధానంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంధ్ర,తెలంగాణ సరిహద్దులోని అటవీశాఖ చెక్ పోస్ట్ లలో డే అండ్ నైట్ అనుమతి ఉండటంతో భక్తులు స్వామిఅమ్మ వార్లు దర్శించుకుని వెంటనే భక్తులు తిరుగు ప్రయాణం కావడంతో పెద్దగా ఎటువంటి సమస్యలు తలెత్తలేదు అని పలువురు భావిస్తున్నారు.రాయలసీమ రేంజ్ డిఐజి విజయరావు,నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది పనితీరుతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించారు.

**1619 పోలీసులతో గస్తీ :** శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో భాగంగా పటిష్ట బందోబస్తు నిర్వహించేందుకు 1619 మంది పోలీసు సిబ్బందిని నియమించారు. 11 రోజుల పాటు జరిగిన మహెూత్సవాల్లో మొత్తం బందోబస్తు సిబ్బందిని 9 సెక్టార్లుగా విభజించడం జరిగింది.ప్రతి సెక్టార్ కు ఇద్దరు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులను,ఇద్దరూ లేదా నలుగురు సబ్– ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులను నియమించడం జరిగింది.ఎండ తాపాన్ని సైతం లెక్క చేయకుండా పోలీసులు విధులు నిర్వర్తించారు.ఒక వైపు పాద యాత్ర భక్తులకు భద్రత కల్పిస్తూనే మరో వైపు రహదారులపై వాహనాలలో శ్రీశైలానికి చేరుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండుట కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వ్యవస్థలను స్థాపించడం జగన్‌కే సాధ్యం

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థ, సచివాలయాల వ్యవస్థ ను ఏర్పాటు చేసి ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైసీపీ ఇన్చార్జి నాయకుడు అది మూలపు సతీష్ లు ఉన్నారు.సోమవారం కోడుమూరు పట్టణంలో నిర్మించిన సచివాలయ భవనం, హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను వారు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఆదిమూలపు సతీష్ లు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలన్నారు. విద్య, వైద్యం ద్వారానే పేదరికం నిర్మూలించవచ్చని నమ్మి విద్యాభి వృద్ధికి, వైద్య రంగానికి, వ్యవసాయ రంగానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింద న్నారు. ప్రతి పేద వారికి నాణ్యమైన వైద్యం అందాలి అని హెల్త్ సెంటర్, ప్రజా సమస్యల కోసం సచివాలయం, రైతులకు సలహాలు ఇవ్వడానికి రైతు భరోసా ఇన్ని సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో తీసుకొస్తే అభివృద్ధి లేదు అని అన్న వాళు ్ళ నా దృష్టిలో మూరు?లు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా జన్మభూమి కమిటీల లో పేరుతో డబ్బులు వసూలు చేసిన వాళ్లు మా ప్రభుత్వం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని



వారు అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి, వైఎస్సార్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్య, ఈ ఒ ఆర్ డి మంజుల, అగ్రికల్చర్ ఏవో రవి ప్రకాష్, డాక్టర్ మదన్ శేఖర్, మాదన్న, జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి, ఎంపీపీ రూతమ్మ, గ్రామ సర్పంచ్ భాగ్య రత్నమ్మ, ఉపసర్పంచ్ మాధులు, కోడుమూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రమేష్ నాయుడు, తేనేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు మక్బుల్ భాష, శ్రీనివాసులు, వెంకటగిరి సర్పంచ్ గోపాల్ రెడ్డి , కృష్ణాపురం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వర్కూరు మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి,జీతూరి ప్రసాద్, మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, రవి ప్రకాష్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, వెంకయ్య పల్లి ఎల్లమ్మ చైర్మన్ మహేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ నాగార్జున, వెంకటగిరి శివుడు, లద్దగిరి భాష, దుబ్బన్న, వైస్ ఎంపీటీసీ రాఘవేంద్ర, సోమన్న, నాగేంద్రయ్య, తిప్పారెడ్డి, గిడ్డ నాయుడు, వార్డ్ మెంబర్లు హనుమంతు, విష్ణు, రాజు, వీరేష్ నాయుడు, సిబి కర్ణ, సురేష్, లింగమయ్య, శ్రీను నాయుడు, అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్లిన డిప్యూటీ తహశీల్దార్ కు సన్మానం

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు డిప్యూటీ తహశీల్దార్ గా పని చేస్తున్న విజయ్ కుమార్ పత్తికొండ ఆర్డీవో ఆఫీస్ కు బదిలీ కావడంతో ఆలూరు రెవెన్యూ అధికారులు తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు.అలాగే ఆలూరు డిప్యూటీ తహశీల్దార్ గా ఆదోని నుండి బదిలీపై వచ్చిన రజనీకాంత్ రెడ్డికి కూడా శాలువా కప్పి పూలమాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు కు బదిలీలు సర్వ సాధారణం అని నాలుగేళ్లుగా ఆలూరు డిటి గా భాధ్యతలు చేపట్టానని ఇంచార్జ్ తహశీల్దార్ గా కూడా పనిచేశానని సిబ్బంది ని ఎవరినైనా భాధపెట్టి ఉంటే క్షమించాలని వారు కోరారు.అనంతరం ఆర్.ఐ బసవన్న గౌడు, ఎన్నికల డిటి.గుండాల్ నాయక్,విఆర్వో లు అమరేష్ రెడ్డి, సత్యనారాయణ,రామకృష్ణ, సచివాలయ సర్వేయర్లు,విఆర్వో లు వారికి వీడ్కోలు పలికారు.

## సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

### – గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు

**మంత్రాలయంరూరల్, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని సిఐ ఏరిషావలి పేర్కొన్నారు. సోమవారం రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండా లంటూ, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు, మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి, మాలపల్లె, సుంకేశ్వరి గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఏరిషావలి, మాధవరం ఎస్ఐ కృష్ణమూర్తిలు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఎవరికి వారు స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలందరి సహకారం ఉంటేనే రాబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయన్నారు. గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే, చట్టవ్యతిరేక పనులు నిర్వహిస్తే, ఎంతటివారినైనా చర్యలు తీసుకుంటామన్నారు.



గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

## తండ్రి జ్ఞాపకార్థంగా తనయుడు చలివేంద్రం ఏర్పాటు



స్థానిక వాల్మీకి సర్కిల్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం చిన్నహ్యాట గ్రామానికి చెందిన తండ్రి బీరప్ప టీచర్ జ్ఞాపకార్థకంగా తనయుడు మాదాసి మాదారి కురవ సంఘం మండల ఉపాధ్యాక్షుడు బసవ స్థానిక వాల్మీకి సర్కిల్ వద్ద ప్రజలకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు.తండ్రి జ్ఞాపకార్థకంగా మూడవ సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు,ప్రయాణికులకు,విద్యార్థులకు దాహార్తిని తీర్చుతున్నాడు.చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యాక్రమంలో సంఘం కన్వీనర్ కౌడికి రాజు,ఆలూరు తాలూక ప్రధాన కార్యాదర్శి మల్లయ్య, శేషప్ప, కాళికప్రసాద్, డాక్టర్ రామాంజినేయులు, పంపాపతి, అంజిని, మంజు, రాజు ,కుమార్, యూసూబ్, శీను, యల్లప్ప, మల్లి, శంకరప్ప పాల్గొన్నారు.

## దుర్గా భోగేశ్వరుడికి పెరిగిన హుండీ ఆదాయం

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడిగరేవుల గ్రామ సమీపంలో ఉన్న శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవాలయం నందు సోమవారం ఆలయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఛైర్మెన్ సునీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో హుండి లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూగత సంవత్సరం రెండు లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల అరవై రెండు రూపాయలు రాగా ఈ సంవత్సరం మూడు లక్షల అరవై నాలుగు వేల ఏడు వందల ముప్పై ఒక్క రూపాయలు వచ్చిందన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఆరవై ఆరు వేల మూడు వందల ఆరవై తొమ్మిది రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎఫ్ఓ పిసి సంపత్ కుమార్. పర్యవేక్షణ అధికారి వి.గోపి పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

### వైసీపీ నుంచి 300 మంది టిడిపిలో చేరిక

### ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** కోడుమూరు నియోజకవర్గం లొ తెలుగుదేశం పార్టీని,నన్ను నమ్ముకుని వస్తున్న నాయకులకు ప్రజలకు అండగా ఉంటానని నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం వైసిపి నాయకులు మల్లేష్ ఆధ్వర్యంలో ముడుమలగుర్తి గ్రామం నుండి దాదాపుగా 300 మంది ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎదురు విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి లు కండువాలు కప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ ఈ వైసిపి ఐదు సంవత్సరాల కాలంలో గ్రామంలో ఏలాంటి అభివృద్ధి జరగలేదని సర్పంచి నిధులు ఇవ్వలేదని గగ్రామంలో డ్రైనేజీ సమస్య రోడ్ల సమస్య మరియు రైతులకు సాగు నీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఎన్ని సార్లు ఎమ్మెల్యేకు చెప్పుకున్న పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామ అభివృద్ధి చేసుకోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అలాగే శ్రీ డి విష్ణువర్ధన్ రెడ్డి నాయకత్వం లోనే జరుగుతుంది అని నమ్మి తెలుగుదేశం పార్టీ లోకి రావడం జరిగిందిని అన్నారు. రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి గారిని అత్యధిక మెజారిటీ తొ గెలిపించడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ డి విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటా అని ఎవరు అధైర్య పడవద్దండని వారికి భరోసా



ఇచ్చారు గత తెలుగుదేశం పార్టీ ఆయాయంలో నేను కోడుమూరు ఇన్చార్జిగా ఉన్నప్పుడు సాగునీటి సమస్యలు తీర్చడానికి చాలా కృషి చేసానని కావున రేపు రాబోయేది తెలుగుదేశం పార్టీ నే అని ఈ యొక్క ముడుమలగూర్తి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలొ సువర్ణమ్మ ఉప సర్పంచ్ కురువ మహేశ్వరి, బోయ మధు, కురువ గోకారి, హరిజన స్వాములు ,షేక్ ఇస్మాయిల్, గొల్ల గోపాల్ ,గొల్ల సురేష్, మాదిగ రవి ,హరిజన ఈయమ్మ ,అంజనమ్మ ,నేష ఈశ్వరప్ప, సూరి, సంజన్న, హరి కృష్ణ, అయ్యస్వాములు, దేవేంద్ర, సుధాకర్, మస్తాన్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు మండల పరిధిలోని మనేకుర్తి గ్రామం వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీ కొని హెూస్పె ట్ కు చెందిన మహమ్మద్ అస్లాం కుమారుడు మహమ్మద్ సిద్దిక్ అఫ్రీది అక్కడిక్కడే మృతి చెందగా రాళ్ళదొడ్డి గ్రామానికి చెందిన షఫీ,బోయ మల్లికార్జున లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఆలూరు పోలీసులు భాదితులను ఆదోని ప్రభుత్వ ఆసు పత్రికి తరలించగా మెరుగైన చికిత్సకోసం కర్నూల్ కు తరలించారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామని పోలీసులు తెలిపారు.

## వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల మండలంలోని ఊడుమాల్పురం గ్రామంలో ఉన్న వైసీపీ నాయకులు టీడీపీలో చేరినట్లు మాజీ మంత్రి, తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈసందర్భంగా ఊడుమాల్పురం గ్రామంలో పైరెడ్డి శివమోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జ్వాలా తిరుమలేష్ ఆధ్వర్యంలో వైయస్సార్ సీపీ నాయకులు జ్వాల నాగేంద్ర, కేశవరెడ్డి, రాముతో పాటు 30కుటుంబాలు మాజీ మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఫరూక్ ఊడుమాల్పురం గ్రామాన్ని అభివృద్ధి చేసింది టీడీపీ హయాంలోనే అని వైయస్సార్ సీపీ హామీలకే పరిమితమైందని అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ఎన్నో ఉన్నాయని అటువంటి దానిని అభివృద్ధి చేయకుండా చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఊడుమాల్పురంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ఎన్నో రోడ్లు, కాలువలు, లైటింగ్ స్తంభాలతో పాటు ఎన్నో అభివృద్ధి పనులతో చేశామన్నారు. కాని వైయస్సార్ సీపీ అధికారంలోకి వచ్చి దాదాపు 5సంవత్సరాల దగ్గర కావస్తున్నా ఊడుమాల్పురం గ్రామానికి చేసిందేమీ లేదన్నారు. ఫిరోజ్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిక:నంద్యాలలోని దేవనగర్, జగజ్జననీనగర్, నందమూరినగర్ నుంచి భారీగా యువకులు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈసందర్భంగా ఉప్పరి సురేష్‌కుమార్, సుబ్రమణ్యం ఆధ్వర్యంలో



ఊడుమాల్పురంలో ఫరూక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న వైసీపీ కార్యకర్తలు

బాలీశ్వరయ్య, వలి, యాసిన్‌తో పాటు 150కుటుంబాలు నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని వారికి ఫిరోజ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో యువకులు నిండా మునిగారని అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చిన వైయస్సార్‌సీపీ అధికారం వచ్చిన తరువాత యువకులకు ఏ ఒక్కటి కూడా చేయకుండా మొండిచేయి చూపించిందని జిల్లాలో ఏ ఒక్క పరిశ్రమ కూడా నెలకొల్పలేదని ఉపాధి లేక యువకులు ప్రాణాలు తీసుకొనే స్టేజికి వచ్చిందని అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి, నంద్యాల టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖలీల్, చింతల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# మల్లన్నకు పుష్పోత్సవం



భ్రామరీ సమేత మల్లికార్జున స్వామి వారికి పుష్పోత్సవ సేవ నిర్వహిస్తున్న వేద పండితులు

**-అశ్వ వాహనంపై ఊరేగిన ఆది దంపతులు**

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఇల కైలాసమైన శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలచివరిరోజు సోమవారం శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామివార్లకు పుష్పోత్సవం నిర్వహించారు. ఉత్సవాల చివరిరోజు సందర్భంగా స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం,శయనోత్సవం,ఏకాంత సేవచేపట్టారు. ముందుగా అక్కమహాదేవి అలంకార మండపంలో శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు అశ్వవాహనసేవ నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన అశ్వవాహనంపై స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉంచి ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజాదిహించారు. ఆలయ ఉత్సవంలో డప్పువాయిద్యాలు,జాన పద కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం జరిపారు. ఇందులో పలు రకాల పసుపు చేమంతి,తెలుపు, చేమంతి,నీలం చేమంతి నందివర్ధనం,గరుడవర్ధనం, ఎర్రగన్నేరు,తెల్లగన్నేరు,మందారం,ఎర్రఆస్టర్, నీలం ఆస్టర్,కాగడాలు, మల్లెలు, కనకాంబరాలు, ఎర్రగులాబీలు,పసుపు గులాబీలు, బహువర్ణ గులాబీ,ఊదా గులాబి మొదలైన 21 రకాలకుసుగంధ పుష్పాలను వినియో గించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు అద్దాల మండపంలో శయనోత్సవం నిర్వహించి చివరిగా స్వామి అమ్మవార్లకు ఏకాంత సేవ నిర్వహించారు.

**ముగిసిన బ్రహ్మోత్సవాలు..:** మార్చి 1నుంచి ప్రారంభమైన మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలు సోమవారం వరకు వైభవంగా జరిగాయి. 11 రోజుల పాటు ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు లక్షలాదిగా తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకుని తరించారు.

# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం



వినతులను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కార మార్గాలు చూపేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాల్‌లో స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్‌తో పాటు డీఆర్వో పద్మజ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ స్పందన సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపేందుకు అధికారులు శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. స్పందన సమస్యలను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు ఏ ఒక్క దరఖాస్తు రీ ఓపెన్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వీకరించిన దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా గడువులోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిష్కారం దొరకని సమస్యలకు సరైన కారణాలను ఎండార్స్ చేస్తూ అర్జీదారులకు అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన ఉందని అధికారులు విజయవంతం చేయాలన్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్నందున అధికారులకు కేటాయించిన విధులను తప్పకుండా పాటించి ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 111 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

# ముస్లింలను కాపాడుకునే బాధ్యత నాది

**– బీజేపీతో పొత్తు ఉందని ముస్లింలకు ఆందోళన వద్దు**
**– ఏ బిల్లు అమలైనా ముస్లింకు అండగా నేనుంటా**
**– నన్ను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించండి**
**– టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్**



రోడ్‌షోలో మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** ముస్లింలను కాపాడుకునే బాధ్యత నాది అని,బీజేపీతో పొత్తు ఉందని ముస్లింలకు ఆందోళన వద్దు అని, ఏ బిల్లు అమలైనా ముస్లింకు అండగా నేనుంటానని, నన్ను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించండి అని కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని చౌక్‌బజార్లో ముస్లిం పిలుపు.. టీడీపీ గెలుపు పేరుతో సోమవారం రోడ్‌షక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు మస్తాక్‌మౌలానా, ముస్లిం నేతలు పాల్గొన్నారు.

**లోకల్ వర్సె నాన్ లోకల్ మధ్య పోటీ :** రానున్న ఎన్నికల్లో కర్నూలులో లోకల్ వర్సెస్ నాన్‌లోక్ మధ్య పోటీ జరుగుతుందని టీజీ భరత్ అన్నారు. దశాబ్దాలుగా కర్నూలులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న తమను గెలిపిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కులం చూడకుండా తాము ఎలాంటి వ్యక్తులమో అందరూ గుర్తించాలన్నారు. తాము అన్ని కులాలు, మతాలను సమానంగా చూస్తామన్నారు. అందుకే తమ దగ్గ ముస్లింలు కూడా దశాబ్దాలుగా పనిచేస్తున్నారన్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు తమ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారని చెప్పారు. తాము ముస్లింలకు కీడు చేశబూమని చెప్పడానికి ఒక ఉదాహరణైనా ఉందా అని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించి తన పనితీరు చూడాలని టీజీ భరత్ కోరారు. జగన్ ప్రభుత్వంలో ముస్లింలకు అన్యాయం జరిగిందని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షఉడు ముస్తాక్‌మౌలానా అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదరిశ అబ్దుల్‌రజాక్, జనసేన కర్నూలు ఇన్‌చార్జి అర్షద్, టీడీపీ నాయకులు మన్సూర్‌అలీఖాన్, లతీఫ్, హమీద్, అబ్బాస్, ముంతాజ్, నౌషాద్, ఇబ్రహీం, మెహబూబ్, జుబేల్‌అలీఖాన్, మోయినుదీన్, షేక్‌ఖాజా, ఫిరోజ్, రెహ్మత్, అస్వర్, మోయిన్, షోయబ్ పాల్గొన్నారు.

# స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు



వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధులు :** స్పందన అర్జీలను పరిష్కరించడంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకుచెబుదాం- స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను కలెక్టర్ జి.సృజన, జేసీ నారపురెడ్డి మౌర్యలతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలను పరిష్కరించడంలో అర్జీలను పరిష్కరించడంలో ఆలస్యం వద్దన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మధుసూదన్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

# సి.ఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



హెలిప్యాడ్ ల్యాండింగ్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** ఈ నెల 14వ తేదీన బనగానపల్లె పట్టణంలో 22కోట్ల వ్యయంతో నిర్మించిన 100పడకల ఆసుపత్రిని ప్రారంభించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన ఖరారైన సందర్భంగా బనగానపల్లెలో సి.ఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. శ్రీనివాసులు మరియు ఎస్పీ రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్‌లు పరిశీలించా రు. హెలిప్యాడ్, ఏరియా ఆసుపత్రి, పార్కింగ్ ప్రదేశాలు, సభాస్థలి ప్రాంగణం తదితర వాటిని వారు పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా ట్రాఫిక్ క్రమబద్దీకరించాలని ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవ లసిన చర్యల గురించి చర్చించారు. సి.ఎం పర్యటన విషయాన్ని బనగానపల్లె శాసన సభ్యుడు కాటసాని రామిరెడ్డి, ఉమ్మడిజిల్లా పరిషత్ ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో చర్చించారు. సి.ఎం సభకు వచ్చే ప్రజలకు సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండలస్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వాలంటీర్లే మాకు దేవుళ్లు.. వైసిపి ఇంఛార్జి విరుపాక్షి..

**ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు తెలియచేయండి..**
**వాలంటీర్ల వ్యవస్థ ఉండాలంటే జగనన్న సిఎంగా ఉండాలి..**
**బి.వై.రామయ్య..**
**రెండు సార్లు బటన్ నొక్కి జగనన్నను సిఎంగా చేద్దాం..**

**ఆలూరు,మేజర్ న్యూస్‌:** వాలంటర్లే వైసిపి పార్టీకి దేవుళ్లు అని వారివల్లే మళ్లీ వైసిపి పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆలూరు వైసిపి ఇంచార్జి విరుపాక్షి అన్నారు. సోమవారం ఆలూరు ఇబ్రహీం ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన వాలంటీర్ల ఆత్మీయ సమావేశంలో కర్నూలు పార్లమెంటు ఇంచార్జి బి.వై.రామయ్య,జేసీసి చైర్మన్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి, జడ్పిటిసిఏరూరు శేఖర్, జనార్ధన్ నాయుడు,మండల కన్వీనర్‌లు జూటూరు మారయ్య,చిన్న ఈరన్నలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతిపక్ష నాయకులు ఇళ్లలో కూడా లబ్ధి పొందిన వారిని గుర్తించి వారుకూడా వైసిపికి ఓటు వేసేలా వారికి అవగాహన కల్పించాలని వారు కోరారు. అలాగే పార్లమెంటు ఇంచార్జి బి.వై.రామయ్య, తెర్నేకల్ సురేంద్రరెడ్డిలు మాట్లాడుతూ వాలంటీర్లు మళ్లీ వేతనాలు తీసుకోవలంటే జగనన్న సిఎంగా కావాలని కావునా వాలంటీర్లు అంటున్న జగనన్నకు మనమందరం మళ్లీ సిఎంగా మరో 30 ఏళ్లు చూడాలని వారు కోరారు. చంద్రబాబు ఒంటరిగా పోటీ చేసే దమ్ములేక బిజెపి,జనసేన అందరితో పొత్తు పెట్టుకుంటున్నార ని అయినా వారుగుంపుగా వచ్చినా మన నాయకుడు ఒక్కడే ఒంటరిగా నిలబడ్డాడని అన్నారు. ఎన్ని కుట్రలు,కుతంత్రాలు పన్నినా వైసిపి గెలుపును ఆపలేరని గతంలో ఇక్కడ పనిచేసిన మంత్రి జయరాం ఎన్నో పదవులు పొంది ఇప్పుడు జగనన్న ను విమర్శిస్తున్నారని జయరాం ఎన్ని కుట్రలుపన్నినావిరుపాక్షివచ్చేటికెట్‌ను అడ్డుకోలేకపోయారని అన్నారు. ఎక్కడున్నా జయ రాంను ఓడించి తీరుతామని దేవనకొండ కన్వీనర్ టపాల శ్రీనివాసులు అన్నారు. వైసిపి కార్యకర్తల,నాయకులు చమటతో ఎదిగిన నిన్ను ఎక్కడ పోటీ చేసినా అక్కడి వైసిపి నాయకులు ఓడగొడతారని హెచ్చరించారు. జగన్ అంటే ధైర్యం అనిఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మగాడు జగన్ అని వారిని మరో 30 ఏళ్లు సిఎంగా చూడాలని జడ్పిటిసి ఏరూరు శేఖర్,జనార్ధన్ నాయుడులు అన్నారు. కావున వాలంటీర్లు తలచుకుంటే వైసిపి అధికారంలోకి రావడం ఖాయ మని మీరందరూ మరో 50 రోజులు కష్టపడాలని జగన్ మనకోసం వంద సార్లు బటన్ నొక్కారని మనం రెండు సార్లు నొక్కి వారికి విజయ ం అందించాలనిఅన్నారు. ఎంపిపి రంగమ్మ,మార్కెట్‌యార్డు డైరెక్టర్ యశోదరెడ్డి, నాయకులు శేషప్ప,ఎంపిపి రామాంజి నేయులు,లుముం బా మండల కన్వీనర్లు పెద్దయ్య,రామిరెడ్డి,షఫివుల్లా, వాల్మికి రామాంజి నేయులు, గిరి,నాగప్ప,ఓబులేసు,లోక్‌నాథ్,యువ నాయకులు ఆర్‌సి ఎం రామాంజి,హరేరామ్,వైస్ ఎంపిపి శ్రీరాములు,నాగవేణిశ్రీధర్, అరికెర వీరేష్,నాగన్న,ఆదిల్,తిక్కన్న, శివ,నాగరాజు,వాలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి ఇంఛార్జి విరుపాక్షి



మాట్లాడుతున్న పార్లమెంటు ఇంచార్జి బి.వై.రామయ్య



మాట్లాడుతున్న జడ్పిటిసి ఏరూరు శేఖర్,

# ఎన్నికల విధులపై నోడల్ అధికారులకు సబ్ కలెక్టర్ అవగాహన



నోడల్ అధికారులకు అవగాహన కల్పిస్తున్న సబ్ కలెక్టర్

**ఆదోని,మేజర్ న్యూస్ :** ఎన్నికల విధులపై ఆదోని నియోజకవర్గ నోడల్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మంది రంలో ఆదోని నియోజకవర్గంలో నోడల్ అధికారులకు ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలి గి ఉండాలన్నారు. వీటిపై త్వరలో జిల్లా స్థాయిలో నోడల్ అధికారులకు శిక్షణ జరుగుతుందన్నారు. ఆదోని నియోజకవర్గంలో 256 పోలింగ్ కేంద్రాలు, 26 సెక్టరోల్, రూట్ అధికారుల టీం, 16 నోడల్ అధికారుల టీమ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ ఎప్పుడు వచ్చినా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు అధికా రి శేషయ్య, తహశీల్దార్ హసినా సుల్తానా, ఎంపిడిఓ విజయశేఖర్ వర్మ, ఎలెక్షన్ డిప్యూటీ తహశీల్దార్ రామేశ్వరరెడ్డి, డిఎల్‌పిఓ పరిపాలన అధికారి వీరభద్రప్ప, డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ అనుపమ్మ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.